
బాచుపల్లి ఇంద్రానగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్


కూకట్‌పల్లి పార్కులో ప్రజలను కలిసి కారుగుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

అభివృద్ధి.. సంక్షేమం.. బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి
- ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ముఖ్యనేతలతో సమావేశమైన ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్యనేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ/దుండిగల్/బాలాజీనగర్/అల్లాపూర్/జగద్గిరిగుట్ట, మే 10 : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి.. పేదలకు సంక్షేమ ఫథకాలు అందించడం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని.. మల్కాజిగిరి అభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో కనీవిని ఎరుగనిరీతిలో అభివృద్ధి.. బస్తీల్లోని పేదలందరికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్‌రావు, ఆవుల రవీందర్‌రెడ్డి, పగుడాల శిరీషాబాబురావు, జూపల్లి సత్యనారాయణ, ముద్దం నర్సింహ యాదవ్, సబిహా బేగం, మహేశ్వరీ శ్రీహరి, పండాల సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు బాబురావు, శ్రావణ్‌కుమార్, డివిజన్‌ల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నేతలు ఉన్నారు.

❖ పదేండ్లలో కూకట్‌పల్లిలో జరిగిన అభివృద్ధిని చూసి... పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు పార్కుల్లో మార్నింగ్ వాక్ చేస్తూ.. ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సంతోష్,ప్రభాకర్, నేతలు ఉన్నారు.

❖ దుండిగల్: మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంద్రానగర్, రాజీవ్ గాంధీనగర్, శ్రీసాయినగర్, ఇందిరమ్మ కాలనీ ఫేస్-1, 2, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య నాయకులకు, కార్యకర్తలతో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ) డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, కార్పొరేటర్లు మేకల వెంకటేశ్, ప్రణయ యాదవ్, జ్యోతి రెడ్డి, ఆగంరాజు, గాజులసుజాత, బాలాజీ, రాఘవేంద్రరావు, పైడి మాధవి, కోఆప్షన్ సభ్యులు అభిషేక్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

❖ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ(వార్డులు)గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రజాప్రతినిధులు, నేతలు కృషి చేయాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు పార్టీ శ్రేణులకు సూచించారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులను సమాయత్తం చేస్తూ ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు కార్యాలయం లో దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన మల్లంపేట్, బౌరంపేట్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ శంభీపూర్ రా జు, ఎమ్మెల్యే వివేకానంద్ సమావేశం నిర్వహించారు. అనంతరం గాగిల్లాపూర్, దుండిగల్ గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. అదేవిధంగా గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంతోపాటు బహదూర్‌పల్లి, డీ.పోచంపల్లి కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్లు, నాయకులు, పాల్గొన్నారు.

❖ బాలాజీనగర్:మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కైత్లాపూర్, సేవాలాల్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, అనితాశ్రీ పాల్, అరుణాశెట్టి, యాదయ్య, సంతోష్, గోపాల్, కృష్ణా, కల్యాణ్, భాగ్య, మంజుల, పుష్పమ్మ, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

❖ మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయమని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ అన్నారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలో హస్మత్‌పేట మసీద్, సుబానీ మసీద్ వద్ద మైనార్టీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు.

❖ అల్లాపూర్ :మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి విజయ తథ్యం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

❖ జగద్గిరిగుట్ట:బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అందుబాటులో ఉండే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు రాగిడి లక్ష్మారెడ్డి ఉమ్మడిగా కృషి చేస్తారని కార్పొరేటర్ జగన్ సూచించారు. జగద్గిరిగుట్ట అంజయ్యనగర్‌లో శుక్రవారం ప్రచారం చేశారు.

కాసానిని అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ప్రజా బలంతో గులాబీ జెండా ఎగురేస్తాం
- కాలనీ వాసులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

వివేకానందనగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, పార్టీ శ్రేణులు

మాదాపూర్/మియాపూర్/శేరిలింగంపల్లి/కొండాపూర్, మే 10:చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని కల్చరల్ సొసైటీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విచ్చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి తీరుతామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించే దిశగా అడుగులు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజార్టీతో ఎంపీ అభ్యర్థి కాసానిని గెలిపించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అందిద్దామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. – మియాపూర్: అన్ని కులాలను సమాన ప్రాతినిధ్యంతో తొలి సీఎం కేసీఆర్ ఆదరించి గౌరవించారని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసానికి మద్దతుగా నియోజకవర్గంలోని ముస్లింలతో ఆత్మీయ సమావేశాన్ని ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం తన నివాసం వద్ద నిర్వహించారు. ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

❖ అడ్డగోలు హామీలిచ్చి అమలు చేయని కాంగ్రెస్‌ను, మతం పేరుతో ప్రజలను వేరుచేసే బీజేపీని పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి మద్దతుగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని సాయినగర్ వెస్ట్‌కాలనీ, రాఘవేంద్ర కాలనీల సభ్యులతో ఎమ్మెల్యే గాంధీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, కాలనీవాసులు, నేతలు పాల్గొన్నారు.

❖ చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి మద్దతుగా నియోజకవర్గంలో కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, వివేకానందనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మియాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నేతలు అన్వర్ షరీఫ్, కిరణ్‌ల నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు.

❖ శేరిలింగంపల్లి:చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్ సాధించి బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నలగండ్లలో పార్టీ శ్రేణులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్తకర్తలు పాల్గొన్నారు.

❖ కొండాపూర్: మున్నూరు కాపుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేసిన బీఆర్ఎస్‌కు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు హఫీజ్‌పేట్ మున్నూరు కాపు సంఘం మెజార్టీ సభ్యులు శుక్రవారం మార్తాండనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తీర్మానం చేశారు. బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఉంటామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో మున్నూరు కాపు సంఘం భవనానికి ప్రత్యేక స్థల కేటాయింపుతోపాటు స్థానిక ఎమ్మెల్యే గాంధీ సహకారంతో భవన నిర్మాణం కొనసాగుతుందన్నారు.

మార్కెట్‌లోకి కొత్త మోడల్ మారుతీ కారు

అత్తాపూర్‌లోని ఆదర్శ్ మోటార్స్ షోరూమ్‌లో మారుతీ కొత్త మోడల్ స్విఫ్ట్ కారును టాలీవుడ్ హీరో నవదీప్ శుక్రవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. నవదీప్ మాట్లాడుతూ.. మారుతీ బెస్ట్ మేంటనెన్స్ ఫ్రీ కార్ల ఆటోమోటివ్ షోరూమ్‌లో ఈ సరికొత్త స్విఫ్ట్ కారును మార్కెట్లోకి విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. కొత్త స్విఫ్ట్‌లో 6 ప్రోగ్రాంలున్నాయని, రివర్స్ కెమెరా పార్కింగ్, ఏబీఎస్ విత్ ఈబీడీ లాంటి అడ్వాన్స్ ఫీచర్స్‌తోపాటు 6 సింగిల్ టోన్, 3 డ్యూయల్స్ ఉన్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఆదర్శ్ ఆటోమోటిప్స్ సీఈఓ నలినీకాంత్, జనరల్ మేనేజర్ రవీందర్, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు. – జూబ్లీహిల్స్, మే10

పోలింగ్ పకడ్బందీగా చేపట్టాలి
జిల్లా కలెక్టర్ శశాంక్

ఏఆర్‌వో కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక్. చిత్రంలో ఏఆర్‌వో స్నేహ శబరీష్

మియాపూర్, మే 10: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా విజయవంతంగా చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి శశాంక్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రి స్వీకరణ సహా ఇతర పోలింగ్ నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని సెక్టోరియల్ అధికారులు పోలింగ్ రోజుతో పాటు ముందు రోజు చేపట్టాల్సిన చర్యలపై ఏఆర్‌వో స్నేహ శబరీష్‌తో కలిసి శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ శశాంక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల రోజుకు ముందు డీఆర్‌సీ కేంద్రం నుంచి సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు సకాలంలో తరలింపు, నిర్వహణకు వసతుల పునః పరిశీలన, పోలింగ్ రోజు 7 గంటల లోపు మాక్ పోలింగ్, 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ యావత్తు సకాలంలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ పూర్తయిన తదుపరి ఈవీఎం యంత్రాలు సహా ఇతర సామగ్రిని తిరిగి డీఆర్‌సీకి తరలించేలా పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉండాలని కలెక్టర్ శశాంక్ ఆదేశించారు. సమావేశంలో డీసీలు, సెక్టోరియల్ అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

జగద్గిరిగుట్ట/మాదాపూర్, మే10:ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతోపాటు ఓటింగ్‌శాతం పెరిగేలా సహకరించాలని పోలీసులు కోరారు. సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జగద్గిరిగుట్టలో ఫ్లాగ్‌మార్చ్ చేపట్టారు. పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన రహదారుల్లో కవాతు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలు, వ్యక్తులపై నిఘా ఉంచినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్, సీఏపీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

❖ మాదాపూర్: పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మాదాపూర్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కవాతు నిర్వహించారు. మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్ ఆదేశాల మేరకు మాదాపూర్ ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేశ్ సిబ్బందితోపాటు కేంద్ర బలగాలతో కలిసి సిద్ధిక్‌నగర్ నుంచి పోలింగ్ స్టేషన్లు, సమస్యాత్మక ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో 78 మంది పోలీసు అధికారులతోపాటు ఎస్సైలు,కానిస్టేబుళ్లు, కేంద్ర బలగాలు ఉన్నారు.

ఒకేషనల్ జూనియర్ కళాశాలలో
అడ్మిషన్లు ప్రారంభం

దుండిగల్, మే 10: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలోని కేఎం.పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రధానాచార్యులు షేక్ మైమూన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈటీ, సీఎస్, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) అండ్ ఎంఎల్‌టీలలో ఇంగ్లిష్/తెలుగు మీడియంలో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు.10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో ఇవ్వబడిన అడ్మిషన్ ఫారంతోపాటు 10వ తరగతి ఉత్తీర్ణత మెమో ఇంటర్నెట్ జిరాక్స్ కాపీ, ఒరిజినల్ టీసీ, బోనోఫైడ్ జిరాక్స్ కాపీ, విద్యార్థి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, కులం ధ్రువపత్రం జిరాక్స్ కాపీ, ఆదాయ ధ్రువపత్రం జిరాక్స్ కాపీ, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు జతపరిచి కళాశాలలో సమర్పించాలన్నారు. కళాశాల తరగతులు జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.

శేరిలింగంపల్లిలో 633 పోలింగ్ కేంద్రాలు సిద్ధం
ఏఆర్‌ఓ, జడ్సీ స్నేహ శబరీష్

శేరిలింగంపల్లి, మే 10: అత్యధిక ఓటర్లు కలిగిన అతిపెద్ద అసెంబ్లీ నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో అదేస్థాయిలో సాధారణ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామని శేరిలింగంపల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం వెస్ట్‌జోన్ కార్యాలయంలో మాదాపూర్‌జోన్ డీసీపీ వినీత్‌తో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..శేరిలింగంపల్లిలో ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. 7.58లక్షల మంది ఓటర్లు కలిగి ఉన్న శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 633 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. వెబ్‌క్యాస్టింగ్‌లో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ సీసీటీవీ కెమెరాలు అందుబాటులో ఉంచడంతోపాటు 156 పోలింగ్ కేంద్రాల వద్ద బయట సీసీటీవీ కెమెరాలు సిద్ధం చేశామన్నారు. మరో 11 పోలింగ్ కేంద్రాలు రిజర్వులో ఉంచామన్నారు. శేరిలింగపల్లిని 57 సెక్టార్లుగా(రూట్‌లు) విభజించి 57 మంది సెక్టార్ ఆఫీసర్లను ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు. మొత్తం 7 నుంచి 8వేల మంది సిబ్బందిని అందుబాటులోకి ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణను రెండు విడుతలుగా అందించామన్నారు. పోలింగ్‌కు అవసరమైన ఈవీఎంలు అన్ని క్షణ్ణంగా పరిశీలించి ప్రత్యేకంగా గచ్చిబౌలి స్టేడియంలోని స్ట్రాంగ్ రూంలో ఉంచామన్నారు. ఆదివారం 12వ తేదీన సిబ్బందికి ఈవీఎంలు, ఈవీప్యాడ్‌లు పంపిణీ జరుగుతుందన్నారు. మే 3 నుంచి 10 వరకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహించామని, మొత్తం 4116 ఓట్లు ఉండగా.. అందులో 3400 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు. హోమ్ ఓటింగ్‌లో 203 మంది ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా ఓటు వేయించుకున్నామన్నారు. శేరిలింగంపల్లిలో 97 శాతం ఓటరు స్లిప్‌లు పంపిణీ చేశామని తెలిపారు. ఓటింగ్ శాతం పెంచేందుకు 5కే రన్‌తోపాటు ఐటీ కంపెనీలు, గేటెడ్ కమ్యూనిటీస్ కాలనీల్లో ప్రత్యేకంగా 65 ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. మొత్తం 2.06 కోట్ల నగదు, 9.85 కిలోల బంగారం 7.5 లక్షల విలువైన మద్యంను సీజ్ చేశామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

పటిష్ట బందోబస్తు : మాదాపూర్ డీసీపీ వినీత్

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో సాధారణ ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టామని మాదాపూర్ డీసీపీ వినీత్ పేర్కొన్నారు. 282 మందిని బైండోవర్ చేశామని, 219 మంది ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 114 కేసులు నమోదు చేశామని, అందులో 30 మద్యం కేసులున్నాయన్నారు. 4 చెక్‌పోస్టులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, 57ఎఫ్ఎస్‌టీ బృందాలు, సీఐఎస్ఎఫ్, సీఆర్‌ఫీఎఫ్, గుజరాత్ ఆర్మ్‌డ్ ఫోర్సుతో పటిష్ట బందోబస్తు చేపడుతున్నామని తెలిపారు. 12న సాయంత్రం 6 గంటల తర్వాత ప్రచారం చేయొద్దని, 144 సెక్షన్ అములులో ఉందన్నారు. పోలింగ్ స్టేషన్లలోకి ఓటు వేసేవారిని

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎఆర్‌ఓ, జెడ్సీ స్నేహ శబరీష్, మాదాపూర్ డీసీపీ వినీత్

మాత్రమే అనుమతి ఇస్తామని, పోలింగ్ కేంద్రానికి 100 లోపు పోలింగ్ సిబ్బంది మాత్రమే ఉంటారని, 200 లోపు అనుమతి ఇచ్చిన వారు మాత్రమే లోపలికి రావాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో 550 మంది పోలీసులు ఉంటారని, ఏదైన సమస్య తలెత్తినప్పుడు డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుసీంద్రరావు, వెస్ట్‌జోనల్ డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, డీసీలు రజనీకాంత్ రెడ్డి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రాలను పరిశీలించిన ఏఆర్‌వో..

మియాపూర్, మే 10: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ నోడల్ అధికారితో కలిసి ఏఆర్‌వో, జడ్సీ స్నేహ శబరీష్ శుక్రవారం పరిశీలించారు. నియోజకవర్గంలోని మస్జీద్ బండలోని పోలింగ్ కేంద్రాలు 348, 349, 350, 351, 352, 358లను ఆమె పరిశీలించి పోలీస్ పరమైన చర్యలపై నోడల్ అధికారితో సమీక్షించారు. ఏఆర్‌వో వెంట డీసీ రజనీకాంత్‌రెడ్డి , పోలీసు నోడల్ అధికారి ఉన్నారు.

MAY
11
HAPPIEST BIRTHDAY
to
OUR BELOVED CORPORATOR
MR. P. SATISH GOUD
From
THE MAN